TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 34 | శనివారం 30 మే 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## వందేమాతరంపై మళ్లీ రగడ..

### కేరళ గవర్నర్ అసంతృప్తి

కేరళ రాజకీయాల్లో మరోసారి 'వందేమాతరం'పై వివాదం చోటుచేసుకుంది. యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) పాలసీ అడ్రస్ సందర్భంగా అసెంబ్లీలో 'వందేమాతరం' గేయాన్ని పూర్తిస్థాయిలో పాడకపోవడంపై గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ శుక్రవారంనాడు అసంతృప్తి వ్యక్తం చేసారు. అసెంబ్లీ నుంచి బయటకు వస్తూ మీడియాతో ఆయన మాట్లాడారు. అధికారిక కార్యక్రమాల్లో గవర్నర్ ఎప్పుడు హాజరైనా సరైన ప్రోటాకాల్ పాటించాల్సి ఉంటుందని అన్నారు. 2

## జూన్ 1న డీకే ప్రమాణ స్వీకారం..

- సిద్ధరామయ్య తనయుడికి డిప్యూటీ సీఎం!
- శనివారం కీలకమైన సీఎల్పీ నేత ఎన్నిక
- ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య
- ఖర్గేను కలిసిన సిద్ధరామయ్య

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామాతో డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టనుండటం ఖాయమైంది. నాయకత్వ మార్పు నేపథ్యంలో తన కుమారుడు, ఎమ్మెల్యే యతీంద్ర సిద్ధరామయ్యకు ఉపముఖ్య మంత్రి పదవి ఇవ్వాలని పార్టీ అధిష్ఠానాన్ని సిద్ధరామయ్య కోరినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. కీలకమైన సీఎల్పీ నేత ఎన్నిక శనివారంనాడు జరుగనుంది. సీఎల్పీ నేతగా డీకే ఎన్నికైన అనంతరం ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది.



2 లో..





## అనుమతి లేకుండా నాగ చైతన్య పేరు, ఫొటో వాడటంపై నిషేధం

తన వ్యక్తిగత హక్కులు, గోప్యతను పరిరక్షించాలని కోరుతూ అక్కినేని నాగ చైతన్య ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అనుమతి లేకుండా తన పేరు, ఫొటోలను దుర్వినియోగం చేస్తున్నారని, వాటిని అడ్డుకోవాలని ఢిల్లీ హైకోర్టులో నాగ చైతన్య పిటిషన్ దాఖలు చేశారు. నాగ చైతన్య పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. కోర్టు నాగచైతన్య అభ్యర్థనపై సానుకూలంగా స్పందించింది. 2



2

## బయటి సవాళ్లను దీటుగా ఎదుర్కొనే స్థితిలో భారత ఆర్థిక వ్యవస్థ: ఆర్‌బీఐ

విగ్రహాల ప్రతిష్ఠాపనకు సంబంధించిన

## సమస్యలు పరిష్కరించాలి



వార్త 2లో

మహనీయుల విగ్రహాల ప్రతిష్ఠాపనకు సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఉన్నతాధికారులను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు ఎదురవుతున్న ఇబ్బందులపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. విగ్రహాల ఏర్పాటులో అధికారులు, పోలీసులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

ఆర్ఎమ్‌యూకి రైళ్ల తయారీ

## బాధ్యత.. ప్రధానికి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు..



వార్త 2లో

కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్( కు 200 ఇంటర్‌సిటీ రైళ్ల తయారీ బాధ్యతను ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అప్పగించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నిరంతర సహకారం అందిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు.రాబోయే ఐదేళ్లలో 200 ఇంటర్‌సిటీ రైళ్లను తయారు చేయాలని రైల్వే శాఖ నిర్ణయించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దీనిపై సమీక్ష నిర్వహించి, ఆ బాధ్యతను కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు అప్పగిస్తూ రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నార

ఓటర్ల జాబితా విషయంలో

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్:

దేశంలో బిజెపి విషపూరిత కుట్రలు చేస్తోందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. బిజెపి కుట్రలతో బెంగాల్ లో ప్రభుత్వమే మారిపోయిందని అన్నారు. గాంధీభవన్ లో ఎస్ఐఆర్ పై శిక్షణ శిబిరం లో మీనాక్షి నటరాజన్, సచిన్ సావంత్, మహేష్ గౌడ్ హాజరయ్యారు. పిసిసి ఎంపిక చేసిన 60 మందికి మాస్టర్ ట్రైనింగ్, ఎస్ఐఆర్ ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 90కి పైగా నియోజక వర్గాల్లో బిఎల్ఎ, జిల్లా, మండల కమిటీలు దాదాపు పూర్తి చేశామని మహేష్ గౌడ్ తెలియజేశారు. బెంగాల్ లో 93 లక్షల ఓట్లు తీసేశారని విమర్శించారు. ఓటర్ల జాబితా విషయంలో అప్రమత్తంగా ఉండాలని, తెలంగాణలో అలాంటి కుట్రలు జరగకుండా చూసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు.



2

## యూపీఎస్సీని చూసి నేర్చుకోండి.. నీట్ పేపర్ లీక్‌పై 'సుప్రీం' వ్యాఖ్య

పాక్సో కేసు: బండి భగీరథ్‌కు

## ముగిసిన పోలీసు కస్టడీ

హైదరాబాద్:

ఫోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్‌కు 3 రోజుల పోలీసు కస్టడీ విచారణ ముగిసింది. ఇవాళ్టితో 3 రోజుల పోలీసు కస్టడీ గడువు ముగియడంతో విచారణ తర్వాత మల్కాజ్‌గిరి కోర్టులో హాజరు పర్చారు. అనంతరం కోర్టు ఆదేశాలతో చర్లపల్లి జైలుకు తరలిస్తారు. ప్రధానంగా బాధితురాలితో ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, స్నాప్‌చాట్‌లలో ఛాటింగ్‌లకు సంబంధించి కొన్ని ఆధారాలను పోలీసులు ఇప్పటికే సేకరించారు. వాటి ఆధారంగానే భగీరథ్‌ను ప్రశ్నించినట్లు తెలుస్తోంది.



# వందేమాతరంపై మళ్లీ రగడ..

## కేరళ గవర్నర్ అసంతృప్తి

**తిరువనంతపురం: అన్వేషనేత్రం ప్రతినిధి**

కేరళ రాజకీయాల్లో మరోసారి 'వందేమాతరం'పై వివాదం చోటుచేసుకుంది. యునైటెడ్ డెమోకటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) పాలసీ అడ్రస్ సందర్భంగా అసెంబ్లీలో 'వందేమాతరం' గేయాన్ని పూర్తిస్థాయిలో పాడకపోవడంపై గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ శుక్రవారంనాడు అసంతృప్తి వ్యక్తం చేసారు. అసెంబ్లీ నుంచి బయటకు వస్తూ మీడియాతో ఆయన మాట్లాడారు. అధికారిక కార్యక్రమాల్లో గవర్నర్ ఎప్పుడు హాజరైనా సరైన ప్రోటాకాల్ పాటించాల్సి ఉంటుందని అన్నారు. కేరళ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ముందు, తరువాత ఒక బ్యాండ్ టీమ్ 'వందేమాతరం' గేయంలోని మొదటి చరణాలను మాత్రమే ప్లే చేసింది. దీనిపై గవర్నర్ మాట్లాడుతూ, గవర్నర్ ఎప్పుడు హాజరైనా వందేమాతర గేయాన్ని పూర్తిగానే పాడాల్సి ఉంటుందని అన్నారు. 'గేయాన్ని ఆలపించలేదు, ప్లే మాత్రమే చేశారు' అని చెప్పారు. అసెంబ్లీ స్పీకర్ తిరువాంచూర్ రాధాకృష్ణన్‌తో తాను ఇప్పటికే మాట్లాడానని, ఏం జరుగుతోందో చూద్దామని అన్నారు.

### గవర్నర్‌ను అమానించడమే..

కాగా, ప్రభుత్వ విధానాలపై గవర్నర్ శుక్రవారంనాడు ప్రసంగించిన సమయంలో వందేమాతరం గేయాన్ని పూర్తిస్థాయిలో ఆలపించకపోవడాన్ని బీజేపీ తప్పుపట్టింది. ఇది లోక్‌భవన్, గవర్నర్‌ను అవమానపరచడమేనని పేర్కొంది. గవర్నర్ ఎప్పుడు హాజరైనా జాతీయగేయం వందేమాతరాన్ని పూర్తి స్థాయిలో వినిపించాలని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలున్నాయని బీజేపీ సీనియర్ నేత, కాలకూట్టం ఎమ్మెల్యే వి.మురళీధరన్ తెలిపారు. అయితే కేరళ ప్రభుత్వం కేంద్రం ఆదేశాలను పాటించలేదన్నారు. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తవుతున్న సమయంలో ఇలా చేయడం జాతీయగేయానికే అవమానమని విమర్శించారు. వీడీ సతీశ్ సారథ్యంలోని యూడీఎఫ్ ప్రభుత్వం జమాతే ఇస్లామీ, సీపీఎం అభిప్రాయాలకు తలొగ్గుతోందని ఆరోపించారు. జాతీయగేయం సెక్యులర్ లైన్స్‌లో లేదంటూ ఆ పార్టీలు చేస్తున్న వాదనతో ప్రభుత్వం ఏకీభవించినట్టు స్పష్టమవుతోందని అన్నారు.

# జూన్ 1న డీకే ప్రమాణస్వీకారం..

## సిద్ధరామయ్య తనయుడికి డిప్యూటీ సీఎం!

## శనివారం కీలకమైన సీఎల్‌పీ నేత ఎన్నిక

## ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య

## ఖర్గేను కలిసిన సిద్ధరామయ్య

**న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి**




కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామాతో డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టనుండటం ఖాయమైంది. నాయకత్వ మార్పు నేపథ్యంలో తన కుమారుడు, ఎమ్మెల్యే యతీంద్ర సిద్ధరామయ్యకు ఉపముఖ్య మంత్రి పదవి ఇవ్వాలని పార్టీ అధిష్ఠానాన్ని సిద్ధరామయ్య కోరినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. కీలకమైన సీఎల్‌పీ నేత ఎన్నిక శనివారంనాడు జరుగనుంది. సీఎల్‌పీ నేతగా డీకే ఎన్నికైన అనంతరం ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. జూన్ 1న డీకే సర్కార్ ప్రమాణస్వీకారం చేయనుంది. అంతవరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య కొనసాగుతారు. కాగా, మంత్రివర్గ కూర్పుపై ఢిల్లీలో సిద్ధరామయ్య, డీకే పార్టీ అధిష్ఠానంతో వరుస సమావేశాలు జరుపుతున్నారు. ఈ సమావేశంలో సిద్ధరామయ్య తన డిమాండ్లను అధిష్ఠానం ముందుంచినట్టు చెబుతున్నారు. యతీంద్ర సిద్ధరామయ్యకు ఉపముఖ్యమంత్రి పదవిని సిద్ధరామయ్య ఆశిస్తున్నారు. దీనితో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు కేజే జార్జి, జి.పరమేశ్వరలకు క్యాబినెట్‌లో చోటు కల్పించాలని సిద్ధరామయ్య కోరినట్టు తెలుస్తోంది. ఆ ఇద్దరూ కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) అధ్యక్ష పదవిని ఆశించడం లేదని ఆయన వివరించినట్టు తెలిసింది.

### రేపు సీఎల్‌పీ సమావేశం

కాగా, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం శనివారంనాడు జరుగనున్నట్టు మీడియాతో మాట్లాడుతూ శివకుమార్ తెలిపారు. కేంద్ర నాయకులు వస్తున్నారని, పార్టీ ఎమ్మెల్యేలంతా బెంగళూరులోనే ఉండాల్సిందని కోరామని ఆయన చెప్పారు.

### ఖర్గేను కలిసిన సిద్ధరామయ్య

మరోవైపు, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను ఆయన నివాసంలో సిద్ధరామయ్య కలిసారు. కర్ణాటక మంత్రులు ప్రియాంక్ ఖర్గే, కేసీ జార్జ్, యతీంద్ర సిద్ధరామయ్య ఆయన వెంట ఖర్గేను కలిసిన వారిలో ఉన్నారు. దీనికి మందు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, విపక్ష నేత రాహుల్ గాంధీని 10 జన్‌పథ్‌లో సిద్ధరామయ్య కలిసారు. మర్యాదపూర్వకంగానే కేంద్ర నేతలను సిద్ధరామయ్య కలిసినట్టు కర్ణాటక కాంగ్రెస్ ఇన్‌చార్జి రణ్‌దీప్ సూర్జేవాలా తెలిపారు. కాంగ్రెస్ అధిష్ఠానం సూచనల మేరకు సిద్ధరామయ్య తన పదవికి గురువారంనాడు రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను ఆమోదించేందుకు, మంత్రిమండలిని రద్దు చేసేందుకు గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ లాంఛనంగా అంగీకరించారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేంత వరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాల్సిందిగా సిద్ధరామయ్యకు గవర్నర్ సూచించారు.

# విగ్రహాల ప్రతిష్ఠాపనకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలి: మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి**

మహనీయుల విగ్రహాల ప్రతిష్ఠాపనకు సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఉన్నతాధికారులను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు ఎదురవుతున్న ఇబ్బందులపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. విగ్రహాల ఏర్పాటులో అధికారులు, పోలీసులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నియమాలకు విరుద్ధమైన స్థలాలపై ముందుగానే నోటీసులు జారీ చేయాలని స్పష్టం చేశారు.చివరి నిమిషంలో అభ్యంతరాలు చెప్పొద్దని అధికారులకు మంత్రి సూచించారు. దళిత సంఘాల నాయకులపై అనవసరంగా కేసులు పెట్టొద్దని తెలిపారు. అలాగే ప్రజల భావోద్వేగాలను గౌరవించాల్సి ఉందని పేర్కొన్నారు. అంబేడ్కర్, ఫులే, జగ్జీవన్ రామ్ ఆశయాలే ప్రభుత్వానికి మార్గదర్శకమని చెప్పారు. సామాజిక న్యాయమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అభివర్ణించారు. విగ్రహాలు సామాజిక చైతన్యానికి ప్రతీకలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. సమస్యల పరిష్కారంపైనే ప్రధాన దృష్టి పెట్టాల్సి ఉందని ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అభిప్రాయపడ్డారు.

# బయటి సవాళ్లను దీటుగా ఎదుర్కొనే స్థితిలో భారత ఆర్థిక వ్యవస్థ: ఆర్‌బీఐ

**ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి**

అంతర్జాతీయ అనిశ్చితులతో సవాళ్లు ఎదురవుతున్నా భారత ఆర్థిక రంగ మౌలిక అంశాలు దృఢంగా ఉన్నాయని ఆర్‌బీఐ తన తాజా వార్షిక నివేదికలో పేర్కొంది. ఈ ఏడాది దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని చెప్పింది. ఈ మేరకు శుక్రవారం భారత రిజర్వ్ బ్యాంకు వార్షిక నివేదికను విడుదల చేసింది.నివేదికలోని వివరాల ప్రకారం, కార్పొరేట్ రంగం, బ్యాకింగ్ రంగం లాభాల్లో ఉండటంతో పాటు మౌలిక వసతుల కల్పనకు భారత్ పెట్టుబడులు వెచ్చిస్తుండటంతో ఈసారి అభివృద్ధికి ఢోకా ఉండదు. అయితే, ఈ ఏడాది ఆర్థికాభివృద్ధికి అంతర్జాతీయ అనిశ్చితులు కొంత ప్రతిబంధకంగా మారాయి. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అభివృద్ధి, ద్రవ్యోల్బణంపై పశ్చిమాసియా ఉద్రిక్తతలు ప్రభావం చూపించనున్నాయి. ఫలితంగా ఆర్థిక అభివృద్ధి ఓ మోస్తరు స్థాయిలో ఉండే అవకాశం ఉంది.అయితే, భారత్ పురోగతి సానుకూలంగానే ఉండనుంది. వివిధ దేశాలతో భారత్ కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాలు కూడా ఆర్థికాభివృద్ధికి చోదక శక్తిగా మారనున్నాయి. ఇక ఎల్ నినో ప్రభావంతో ఈసారి భారత్‌లో వ్యవసాయ ఉత్పాదకత తగ్గే అవకాశం ఉందని కూడా ఆర్‌బీఐ తన నివేదికలో అంచనా వేసింది. ఈ వానాకాలం మలిదశలో హిందూ మహాసముద్రంలో పరిస్థితులు కొంత అనుకూలించి ఎల్ నినో ప్రభావం కొంత తగ్గవచ్చని కూడా ఆర్‌బీఐ అంచనా వేసింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశీయంగా ఎరువులు, ఇతర ముడి సరకుల ధరలపై ఒత్తిడి ఉంటుందని ఆర్‌బీఐ అంచనా వేసింది. ఎరువుల కొరత లేకుండా పలుమార్గాల్లో భారత్ వాటిని సమకూర్చుకుంటున్నందున ఇక్కట్లు తక్కువగా ఉండొచ్చని పేర్కొంది. దేశంలో తగినంత ధాన్యం నిల్వలు, రిజర్వాయర్లల్లో నీటి నిల్వలు ఉండటంతో వ్యవసాయంపై ఎల్ నినో ప్రభావం కొంత తగ్గి ఈ ఏడాది ద్రవ్యోల్బణం అదుపులోనే ఉంటుందని ఆర్‌బీఐ అంచనా వేసింది. 2026–31 మధ్య కాలానికి ఆర్‌బీఐ, కేంద్ర ప్రభుత్వం ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి పరిమితం చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. డీబీటీ పథకాలు, డొమెస్టిక్ రిటైల్ విభాగంలో డిజిటల్ కరెన్సీని మరింత విస్తరించే యోచనలో తాము ఉన్నట్టు కూడా ఆర్‌బీఐ తెలిపింది.

# రైతులు, కరెంటు, వ్యవసాయ బంధాన్ని విడదీయలేనిది : నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి**

విద్యుత్ శాఖ అనేది సర్వీస్ డిపార్ట్ మెంట్..అందులో వివిధ కేటగిరీలు ఉండొచ్చునని, ఆర్థిక వ్యవస్థను నడిపే అత్యంత కీలకమైనది విద్యుత్ రంగం అని బిఆర్ఎస్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. రైతాంగ శ్రేయస్సుకు సంబంధించిన ప్రధాన అంశమిది అని ప్రభుత్వ దరఖాస్తును తిరస్కరించాలని కోరుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆదరబాదరాగా 2వ తేదీ నుంచి అమలు చేయడం ఎలా సమంజసం అని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర విచారణ చేసి వివరణ తీసుకుంటే మంచిది అని సూచించారు. మిగతా రంగాలకు చోదక శక్తిగా ఉపయోగపడుతున్న విద్యుత్ రంగం గ్రామీణ ప్రాంత ప్రజల, రైతుల సంక్షేమాన్ని పరిగణంలోకి తీసుకోవాలని, రైతులు, కరెంటు, వ్యవసాయ బంధాన్ని విడదీయలేనిదని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. సమైక్య పాలనలో విద్యుత్ సంక్షోభాన్ని అనుభవించామని, ఆనాడు గ్రావిటీ ద్వారా నీళ్లు తరలించే ప్రాజెక్టులు కట్టి ఉంటే బాగుండేదని నిరంజన్ రెడ్డి అన్నారు.



దేశంలోనే ఆహార ఉత్పత్తి తెలంగాణ నుంచే జరుగుతోందని, 2014 నాటికి విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 7,778 మె.వా. ఉండేదని చెప్పారు. 2023 ఆగస్టు నాటికి 18,756 మె.వా. విద్యుత్ సామర్థ్యానికి, గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 6666 మె.గా. ఉంటే 15497 మె.గా. కి, తలసరి విద్యుత్ వినియోగం 1,196 నుంచి యూనిట్లకు తీసుకెళ్లామని అన్నారు. అవసరాలకు అనుగుణంగా వివిధ స్థాయిల విద్యుత్ సబ్ స్టేషన్లు పెంచామని, డిస్కంల సంఖ్యను 2138 నుంచి 3210 కి, పవర్ ట్రాన్స్ ఫార్మర్లను 3272 నుంచి 5690కి, డిస్ట్రిబ్యూటర్ ట్రాన్స్ ఫార్మర్లను 46937 నుంచి 8.62 లక్షలకు, వ్యవసాయ కనెక్షన్లు 19 నుంచి 28 లక్షల పై చిలుకుకు తీసుకెళ్లామని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

# అనుమతి లేకుండా నాగ చైతన్య పేరు, ఫొటో వాడటంపై నిషేధం

**న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి**

తన వ్యక్తిగత హక్కులు, గోప్యతను పరిరక్షించాలని కోరుతూ అక్కినేని నాగ చైతన్య ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అనుమతి లేకుండా తన పేరు, ఫొటోలను దుర్వినియోగం చేస్తున్నారని, వాటిని అడ్డుకోవాలని ఢిల్లీ హైకోర్టులో నాగ చైతన్య పిటిషన్ దాఖలు చేశారు. నాగ చైతన్య పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. కోర్టు నాగచైతన్య అభ్యర్థనపై సానుకూలంగా స్పందించింది. నాగ చైతన్య వ్యక్తిత్వ హక్కులు పరిరక్షిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అనుమతి లేకుండా నాగ చైతన్య పేరు, ముఖ రూపం, కంఠస్వరం వాణిజ్యపరంగా వాడటంపై నిషేధం విధించింది.

### కొద్దిరోజుల క్రితం నాగార్జున..

తన వ్యక్తిగత హక్కులకు (పర్సనాలిటీ రైట్స్) భంగం కలిగిస్తున్నారంటూ కొద్దిరోజుల క్రితం ఢిల్లీ హైకోర్టులో సినీ నటుడు అక్కినేని నాగార్జున పిటిషన్ దాఖలు చేశారు. ఓ బట్టల వ్యాపారి దుస్తులపై తన చిత్రాలు, పేరు వాడుతున్నాడని నాగార్జున కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసుపై మే 12వ తేదీన కోర్టు విచారణ జరిపింది. న్యాయస్థానం సదరు వ్యాపారిపై సీరియస్ అయ్యింది. నాగార్జున ఫొటోలను వాణిజ్యపరంగా వాడుకునే అధికారం మీకు ఎవరిచ్చారంటూ కోర్టు నిలదీసింది.వ్యాపారి తరఫు న్యాయవాది శృతి అయ్యర్ వాదనలు వినిపిస్తూ 'ది ఘోస్ట్' సినిమాకు తాము అధికారిక మర్చండైజింగ్ భాగస్వాములమని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. కాబట్టి తమకు కేసు నుంచి మినహాయింపు ఇవ్వాలని అభ్యర్థించారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును ఆగస్టు 3వ తేదీకి వాయిదా వేసింది.

# యూపీఎస్‌సీని చూసి నేర్చుకోండి.. నీట్ పేపర్ లీక్‌పై 'సుప్రీం' వ్యాఖ్య

**ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి**

నీట్ పేపర్ లీక్ ఉదంతంపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు తాజాగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీపై(ఎన్‌టీఏ) పలు ప్రశ్నలు సంధించింది. ఇన్ని నిఘా వ్యవస్థలు, కమిటీలు ఉన్నా పేపర్ ఎలా లీకైందని ప్రశ్నించింది. సివిల్స్ పరీక్షలు నిర్వహించే యూపీఎస్‌సీలో ఇలాంటి ఉదంతాలు ఎప్పుడూ వెలుగుచూడలేదని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. యూపీఎస్‌సీని చూసి నేర్చుకోవాలని ఎన్‌టీఏకు సూచించింది.కోర్టు విచారణకు ఎన్‌టీఏ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరయ్యారు. నీట్ వ్యవస్థ ప్రక్షాళనకు ఏర్పాటైన హైలెవెల్ కమిటీ చైర్మన్, ఇస్రో మాజీ చీఫ్ డా. రాధాకృష్ణన్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్‌టీఏ, డా. రాధాకృష్ణన్ దాఖలు చేసిన అఫిడవిట్‌లను సర్వోన్నత న్యాయస్థానం పరిశీలించింది. కేంద్రం తన ఎఫిడవిట్ దాఖలు చేసేందుకు న్యాయస్థానం అదనపు గడువు ఇచ్చింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ నరసింహ మాట్లాడుతూ పేపర్ లీక్‌కు ఆస్కారం కల్పించిన పరిస్థితులు ఏమిటని డా. రాధాకృష్ణన్‌ను ప్రశ్నించారు. గతంలో అనేక రక్షణలను ఏర్పాటు చేసినా పేపర్ ఎలా లీక్ అయ్యిందని అన్నారుఇందుకు డా. రాధాకృష్ణన్ బదులిస్తూ పేపర్ సెట్టింగ్ ప్రక్రియలో సమస్య తలెత్తిందని అన్నారు. ప్రస్తుతం ఆ లోపాలనూ సరిదిద్ది వ్యవస్థను మరింత బలోపేతం చేశామని అన్నారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి సమస్య తలెత్తకుండా గతంలో మొత్తం 101 సూచనలు చేశామని చెప్పారు. వాటిల్లో 60 తాత్కాలిక సూచనలను 2025–26 పరీక్ష కోసం ప్రత్యేకంగా రూపొందించినట్టు చెప్పారు. ఇతర మార్గదర్శకాలు కూడా త్వరలో పూర్తిస్థాయిలో అమలవుతాయని చెప్పారు. మరోసారి ఇలాంటివి జరగవని ధీమా వ్యక్తం చేశారు. సంస్కరణలే తమ లక్ష్యమని పేర్కొన్నారు.కేవలం సంస్కరణలతో పరిస్థితి చక్కబడదని కోర్టు వ్యాఖ్యానించింది. తప్పు జరిగినప్పుడు బాధ్యత ఎవరిదనే దానిపై స్పష్టత ఉండాలని పేర్కొంది. బాధ్యత ఎవరు తీసుకుంటారనేది తేల్చకుండా ఎన్ని కమిటీలు, మీటింగ్‌లు ఏర్పాటు చేసిన ఫలితం ఉండదని వ్యాఖ్యానించింది.ఇక ఈ అంశంపై సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ పేపర్ లీక్‌పై విచారణ జరుగుతోందని అన్నారు. జూన్ 21న నిర్వహించనున్న పరీక్ష కోసం కొత్త వ్యవస్థలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. ప్రధాని స్వయంగా ఈ అంశాన్ని పర్యవేక్షిస్తున్నారని కోర్టుకు తెలిపారు.

# ఆర్‌ఎమ్‌యూకి రైళ్ల తయారీ బాధ్యత.. ప్రధానికి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు..

**హైదరాబాద్:**

కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్( కు 200 ఇంటర్‌సిటీ రైళ్ల తయారీ బాధ్యతను ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అప్పగించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నిరంతర సహకారం అందిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు.రాబోయే ఐదేళ్లలో 200 ఇంటర్‌సిటీ రైళ్లను తయారు చేయాలని రైల్వే శాఖ నిర్ణయించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దీనిపై సమీక్ష నిర్వహించి, ఆ బాధ్యతను కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు అప్పగిస్తూ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. ఈ ఇంటర్‌సిటీ రైళ్లు 20 కోచ్‌ల కాన్ఫిగరేషన్‌తో, ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, మెరుగైన వెంటిలేషన్, సురక్షితమైన కోచ్ డిజైన్ వంటి ఆధునిక సదుపాయాలను కలిగి ఉంటాయని ఆయన పేర్కొన్నారు. వీటిని సాధారణంగా సుమారు 300 కిలోమీటర్ల దూరం ఉన్న మార్గాల్లో నడిపిస్తారని తెలిపారు. అలాగే ప్రతి ట్రిప్‌లో చాలా స్టాప్‌లు ఉంటాయని కేంద్ర మంత్రి చెప్పారు.ఇంటర్‌సిటీ రైళ్లు గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణాలు, నగరాల మధ్య ప్రజలు సులభంగా ప్రయాణించేందుకు ఈ రైళ్లు ఉపయోగపడతాయని అన్నారు. ఇవి తమ సమీప పట్టణాల్లో ఉన్నత విద్య కోసం వెళ్లే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటాయని చెప్పారు. అలాగే ఆరోగ్యం, ఉద్యోగం, ఉపాధి కోసం ప్రయాణించే సామాన్య ప్రజలకూ ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

# వనపర్తిలో బొలెరోను ఢీకొట్టిన లారీ: ఐదుగురు మృతి

**కొత్తకోట:**

వనపర్తి జిల్లా కొత్తకోట మండల పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ముమ్మళ్ల పల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి 44 పై ఆగి ఉన్న బొలెరోను వెనక నుండి లారీ అతివేగంగా ఢీకొట్టడంతో ఐదుగురు మృతి చెందారు. ఘటనా స్థలంలో ముగ్గురు దుర్మరణం చెందగా గాయపడడంతో ఇద్దరు చికిత్స పొందుతూ చనిపోయారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# రూబియో పర్యటనలో ఆంతర్యం



భారత్ అమెరికా మధ్య గత ఏడాది కాలంగా ద్వైపాక్షిక సంబంధాలు బాగా దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితుల్లో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత్‌లో నాలుగు రోజుల పాటు పర్యటించడంలో విశేష ప్రాముఖ్యత ఉంది. అమెరికా విదేశాంగ మంత్రిగా 2025 జనవరిలో మార్కొ రూబియో బాధ్యతలు చేపట్టిన తరువాత భారత్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఈ పర్యటన ఉద్దేశం ద్వైపాక్షిక సంబంధాలను సజావుగా మార్చడానికే అన్న భావం కలుగుతోంది. భారత్ అమెరికా మధ్య సమస్యలు బహుముఖంగా ఉన్నాయి. అమెరికా భారీ టారిఫ్‌లు, వీసాల్లో పెద్ద ఎత్తున కోతలు, ఇమ్మిగ్రేషన్, అవుట్ సోర్సింగ్‌లతోపాటు భారత దేశ ఇంధన కొనుగోలుపైన, పెట్టుబడులపైన ఆంక్షల విధింపు, చైనా, పాకిస్థాన్ దేశాలతో కలిసి భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్, అతని కేబినెట్ సహచరుల అవమానకర వ్యాఖ్యలు చేయడం ఇలా ఎన్నో సమస్యలు కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై ఇజ్రాయెల్‌తో కలిసి అమెరికా భీకర దాడులు ప్రారంభించడంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు వ్యాపించి, హర్మూజ్ జలసంధి ముట్టడికి గురైంది. ఫలితంగా భారత్‌కు తీవ్ర ఆర్థిక సంక్షోభం ఎదురైంది. ఇన్ని జరిగినా సరే అమెరికాకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం ఎలాంటి విమర్శలు చేయలేదు. ఈ పరిస్థితుల్లో అమెరికా విదేశాంగ మంత్రి రూబియో భారత్ పర్యటనలో దైపాక్షిక సంబంధాల అజెండాతోపాటు క్వాడ్ విదేశాంగ మంత్రుల సదస్సు కలిసి వచ్చింది. అమెరికా ఏకపక్ష చర్యలతో దెబ్బతిన్న ద్వైపాక్షిక సంబంధాలు రూబియో పర్యటనతో మెరుగుపడతాయన్న ఆశలు కలిగించింది. భారత్ ఒక నరకం వంటిదని ఇటీవల ట్రంప్ పదేపదే చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలు అసంబద్ధమైనవని, అనుచితమైనవని, ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను ఇవి దెబ్బతీస్తాయని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ తీవ్రంగా ఖండించింది. ఇవన్నీ ఏమీ కానట్టు రూబియో తన పర్యటనలో భారత్‌అమెరికా సంబంధాలు అత్యంత కీలకమైనవని, భవిష్యత్తులో ఈ ద్వైపాక్షిక సంబంధం మరింత బలపడుతుందని అభిప్రాయం వెలిబుచ్చారు. అంతేకాదు భారత్‌ను ట్రంప్ ఒక గొప్ప దేశంగా అభివర్ణిస్తుంటారని సర్ది చెప్పుకున్నారు. ఏదైతేనేం మార్కో రూబియోకు భారత్ ఎర్ర తివాసీ పరిచి ఘనస్వాగతం పలికింది. ప్రధాని నరేంద్ర మోడీ కూడా తన ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి స్వయంగా రూబియోకు స్వాగతం పలికారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్ రూబియోతో కలిసి అమెరికా దౌత్య కార్యాలయ ఆహ్వాన వేడుకలతోపాటు వారాంతపు సమావేశాల్లో ఎక్కువ సేపు గడిపారు. అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవంతోపాటు రూబియో పుట్టిన రోజు వేడుకల్లో జైశంకర్ పాల్గొన్నారు. ఆ తరువాత కోల్‌కతా లోని మిషనరీస్ ఆఫ్ ఛారిటీని అక్కడ నుంచి ఆగ్రా, జైపూర్‌లను రూబియో సందర్శించారు. ద్వైపాక్షిక చర్చల్లో విదేశాంగ మంత్రులు వాణిజ్యం, ఇంధనం, పౌర అణు సాంకేతికత, రక్షణ రంగ సహకారం, ప్రాంతీయ, భౌగోళిక రాజకీయ సంఘర్షణలతోసహా ద్వైపాక్షిక సంబంధాలపై సమగ్రస్థాయిలో చర్చించారు. కీలకమైన ఖనిజాలపై వేరుగా ఒప్పందం జరగడమే కాక, క్వాడ్, 15 దేశాల సిలికా కూటమిలో ఉభయ దేశాల భాగస్వామ్యం ప్రతిబింబించింది. అమెరికా నేతృత్వంలో ఏర్పాటైన అంతర్జాతీయ వ్యూహాత్మక సాంకేతిక కూటమే 'పాక్స్ సిలికా'. ఇందులో భారత్ సహా 15ం దేశాలు భాగస్వామ్యంగా ఉన్నాయి. కృత్రిమ మేధస్సు (ఎఐ), సెమీ కండక్టర్లు (చిప్స్), కీలక ఖనిజాల సరఫరా గొలుసులను పటిష్టం చేయడం దీని ముఖ్య ఉద్దేశం. అయితే భారత్ అత్యంత విశ్వసనీయమైన భాగస్వామిగా అమెరికా ఇదివరకు గుర్తించేది. కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి కనిపించకపోవడం ద్వైపాక్షిక సంబంధాల్లో ప్రధాన సమస్యగా తయారైంది. ఈ విషయంలో భారత్ ఆందోళనను గుర్తించడంలో అమెరికా విఫలమైంది. అయితే రూబియో ఈ సందర్భంగా ఫ్రాన్స్ లోని ఎవియన్ లెస్ బెయిన్స్‌లో జూన్ మధ్యలో జరగనున్న జి7 శిఖరాగ్ర సదస్సు ప్రస్తావన తీసుకొచ్చారు. ఈ సదస్సులో అమెరికా, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, బ్రిటన్ తదితర ఏడు సభ్యదేశాలతోపాటు యూరోపియన్ యూనియన్ ప్రతినిధులు కూడా పాల్గొంటారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రపంచ వాణిజ్య సమస్యలపై అగ్రదేశాల అధినేతలతోపాటు ప్రత్యేక ఆహ్వానితునిగా భారత దేశ ప్రధాని మోడీ కూడా పాల్గొనున్నారు. ఈ శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ముఖాముఖీ భేటీ కానున్నారని మార్కొ రూబియో వెల్లడించడం ముఖ్య విశేషం. ఈమేరకు రెండు వైపులా సన్నాహాలు జరుగుతున్నాయని రూబియో ప్రకటించారు. 2025 ఫిబ్రవరిలో ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించిన తరువాత ఇప్పటివరకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధాని మోడీ ముఖాముఖిగా భేటీ కాలేదు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరిగిన తరువాత ఉభయ దేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో ఏయే ఆర్థిక, ఇంధన, ప్రాంతీయ భద్రత రంగాలు దెబ్బతిన్నాయో ఆయా రంగాలను మెరుగుపర్చుకోవడానికి జి7 శిఖరాగ్ర సదస్సు చక్కని అవకాశం కలిగిస్తుందన్న నమ్మకం కలుగుతోంది. ఒక విధంగా చెప్పాలంటే అమెరికా భారత్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపర్చుకోవాలన్న ప్రయత్నంలో భాగంగానే రూబియో పర్యటన జరిగింది.

# మార్కెట్లోకి న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్

## ఆవిష్కరించిన రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అనంతపురం : అనంతపురం ఆర్ ఎఫ్ రోడ్ లోని శివ సాయి హోండా షోరూంలో ఇటీవల హోండా సంస్థ రూపొందించిన న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్ సరికొత్త ద్విచక్ర మోడల్స్ ను రాష్ట్ర రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %ౕ% యువతకు నచ్చే విధంగా హోండా సంస్థ వాహనాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శివ సాయి హోండా సంస్థ 21 సంవత్సరాలుగా సుదీర్ఘమైన సేవలు అందించి ప్రజల ఆదరణ పొందడం అభినందనీయమన్నారు. ఈ నేపథ్యంలో 21 వ వార్షికోత్సవం సందర్భంగా తీసిన లక్కీ డ్రా లో సత్య సాయి జిల్లా చెన్నే కొత్తపల్లికి చెందిన వంశీకృష్ణకు లక్కీ డ్రాలో లభించిన ఆపిల్ మొబైల్ ను మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ నేపథ్యంలో శివ సాయి హౌండా అధినేత మల్లికార్జున




మాట్లాడుతూ వాహనదారులకు శివ సాయి హోండా రెండు దశాబ్దాలుగా సేవలందించి ఆదరణ పొందామని చెప్పారు. భవిష్యత్తులోనూ నాణ్యమైన నమ్మకమైన సేవలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ వీర్రాజు, సిటీ యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజేష్ శివ సాయి హోండా సేల్స్ మేనేజర్ శేషాద్రి, సర్వీస్ మేనేజర్ షఫీ, టాటా గోల్డ్ ఇన్చార్జ్ రావు, శివ సాయి హోండా అకౌంటెంట్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చులతో సతమతం

## అయోమయంలో 58 శాతం కుటుంబాలు

## వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్

న్యూఢిల్లీ :

పెరిగిన ధరలు, ఖర్చులతో దేశంలోని సగంపైగా కుటుంబాలు సతమతం అవుతోన్నాయి. ఖర్చులను ఎలా అధిగమించాలో అర్థం కావడం లేదని 58 శాతం కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేశాయని వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్‌లో తెలిపింది. వినియోగదారులు ట్రెండ్స్‌ను పరిశోధించే ఈ గ్లోబల్ రీసెర్చ్ సంస్థ 6,000పైగా కుటుంబాల అభిప్రాయాలతో.. ఖర్చా 3.0 అనే అధ్యయనం చేసింది. ఆ వివరాలు.. 2025 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారతీయుల కుటుంబాల సగటు వ్యయాలు 14 శాతం పెరిగి రూ.56,135కు చేరింది. ఇది ఆదాయం కంటే ఎక్కువని వెల్లడించింది. 2022లో సగటు త్రైమాసిక ఖర్చులు సుమారు రూ.42,000గా ఉన్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలు, తక్కువ ఆదాయాలు గల వర్గాలు ఖర్చులలో ఏకంగా 18 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. అదే విధంగా నగరాల్లోని ఉన్నత ఆదాయ కుటుంబాల్లో కూడా త్రైమాసిక ఖర్చులలో 15 శాతం పెరుగుదల నమోదయ్యింది. భారతీయ కుటుంబాల్లో గత మూడేళ్లలో ఆర్థిక ఒత్తిడి విపరీతంగా పెరిగింది. వినియోగదారులు అవసరమైన ఖర్చులను, రుణ బాధ్యతలను సమతుల్యం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. ”ఖర్చులు పెరుగుతున్న నగర, గ్రామీణ ప్రాంతాల్లో చాలా కుటుంబాలు అవసరమైన వస్తువులు, పొదుపు, రుణ చెల్లింపులకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. వినియోగదారులు తమ ఎంపికలలో మరింత జాగ్రత్తగా ఉంటున్నారు. బ్రాండ్‌లకు ఇది ఒక కీలక సమయం. వారు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సరసమైన, అవసరమైన, బాధ్యతాయుతమైన విలువను అందించే విధంగా తమ వ్యూహాలను రూపొందించాలి.” అని వరల్డ్‌ప్యానల్ బై న్యూమరేటర్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ కె రామకృష్ణన్ అన్నారు. దేశంలోని 58 శాతం కంటే ఎక్కువ గృహాలు ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బంది పడుతున్నాయని తమ రిపోర్ట్‌లో తేలిందన్నారు. ఇది గత సంవత్సరం 38 శాతంతో పోల్చితే చాలా ఎక్కువన్నారు. కేవలం 17 శాతం కుటుంబాలు మాత్రమే సౌకర్యవంతంగా జీవిస్తున్నాయన్నారు. మిగిలినవారు ఏదో విధంగా ఖర్చులను నిర్వహిస్తున్నాయన్నారు. బడ్జెట్‌లు కుంచించుకుపోతుండటంతో భారతీయ వినియోగదారులు తమ ఖర్చులను ప్రాథమిక అవసరాలపై కేంద్రీకరిస్తున్నారన్నారు. సుమారు 80 శాతం మంది అవసరమైన కిరాణా సామాగ్రిని మాత్రమే కొంటున్నట్లు తెలిపారు. చాలా మంది చౌకైన బ్రాండ్‌లకు మారుతున్నారు. ఆకస్మిక కొనుగోళ్లను తగ్గిస్తున్నారన్నారు.



అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

# పేపర్‌పై 18 శాతం జిఎస్‌టి అనుచితం

## కాగితం విలాస వస్తువు కాదు

## తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ ఆందోళన

బిజినెస్ బ్యూరో : కేంద్ర ప్రభుత్వం కాగితంపై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వేసిందని.. ఇది అనుచితమని తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అభిషేక్ విజయవార్జీ అన్నారు. పేపర్ విలాస వస్తువు కాదని.. ఇది అత్యవసర వస్తువని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, ప్రచురణకర్తలు, ప్రింటర్లు, ప్యాకేజింగ్ పరిశ్రమ సహా సమాజంలో ఎంతో మంది ప్రతిరోజూ ఉపయోగించే ఒక అత్యవసర వస్తువు కాగితం అన్నారు. దీనిపై ఇటీవల జిఎస్‌టిని 18 శాతానికి పెంచడం వల్ల విద్య, సంబంధిత పరిశ్రమలపై అధిక భారం పడుతుందన్నారు. కాగితం కేజీ రూ.70, జిఎస్‌టి ఐదు శాతం కలిపితే రూ.73.50 అవుతుందన్నారు. అదే 18 శాతం జిఎస్‌టి అయితే రూ.82.60 అవుతుందన్నారు. కిలోపై అదనంగా 12 శాతం భారం పడనుందన్నారు. నూతన జిఎస్‌టితో నోటుబుక్స్, పాఠ్య పుస్తకాలు, పరీక్ష పత్రాలు, ప్యాకేజింగ్, రోజువారీ ఉత్పత్తులపై అనేక రెట్లు పెరుగుతుందని చెప్పారు. దేశంలో కాగితం పరిశ్రమ అడవులను నరకడం లేదన్నారు. సొంతంగా చెట్లను సాగు చేస్తుందన్నారు. కాగితంపై జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు.



# యువత వ్యాపార రంగంలోకి రావాలి

జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

ఎస్సీ,ఎస్టీ హబ్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్







**సూర్యాపేట జిల్లా న్యూస్ మే: 29 (అన్వేషనేత్రం):**

యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురు చూడకుండా వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించు కోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. జాతీయ ఎస్సీ,ఎస్టీ హబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సీ,ఎస్టీ వ్యాపారవేత్తల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.జిల్లా అభివృద్ధి చెందాలంటే యువత పారిశ్రామిక రంగంలో రాణించాలని, రాష్ట్ర,దేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఎస్సీ,ఎస్టీ వర్గాలకు ప్రభుత్వం కల్పిస్తున్న రిజర్వేషన్లు,ప్రోత్సాహక పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యాపార రంగంలో ముందుకు రావాలని కోరారు.వ్యాపార కేంద్రాలు,పరిశ్రమలు ఎలా ఏర్పాటు చేసుకోవాలి,వ్యాపార నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటనే అంశాలపై చాలా మంది యువతకు సరైన అవగాహన లేదని పేర్కొన్నారు.అలాంటి వారికి మార్గనిర్దేశం చేయడంలో మిక్కి చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు.విజయం సాధించిన పారిశ్రామిక వేత్తల అనుభవాల నుంచి స్ఫూర్తి పొందడంతో పాటు,వ్యాపారంలో ఎదురైన వైఫల్యాల నుంచి కూడా గుణపాఠాలుగా నేర్చుకోవాలని సూచించారు.యువతలో వ్యాపార దృక్పథాన్ని పెంపొందించి వారిని సమర్థవంతమైన వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న చర్యలు సమాజ అభివృద్ధికి దోహద పడతాయని అన్నారు.పరిశ్రమల స్థాపనలో అవసరమైన సహకారం అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. నిబద్ధత,కృషి,సంకల్పం ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని యువతకు సందేశం ఇచ్చారు.ఈ సదస్సులో మాదిగ ఇండస్ట్రియల్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ అధ్యక్షులు తక్కిళ్ళ విప్లవగాంధీ,ఎన్ఎస్ఎస్ హెచ్ఓ ఇంచార్జి ఎస్.సురేష్,ఎన్ఎండిసి డిజిఎం హరి కిషన్,డిఐసి అడిషనల్ డైరెక్టర్ శోభారాణి,టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్,ప్రచార కార్యదర్శి ఉమాపతి,కోశాధికారి శ్రీనివాస రాజు, జిల్లా సమన్వయ కర్త పడిదల శంకర్, డైరెక్టర్ దుబ్బా నాగేశ్వర్, మహిళా విభాగం అధ్యక్షురాలు కవిత,నాగేంద్ర గౌడ్, రవివర్మ,పడిదల జానకిరామ్, నమోనా గ్లోబల్ వెంచర్ ఫౌండర్ బొడ్డు రిషి,ఎస్సీ,ఎస్టీ పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గం

ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మొన్సిపల్ పరిధిలో మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్ జరిగిన తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులుగా నియమితులైన సందర్భంగా గౌరవ



తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు గారి అధ్యక్షతన మోత్కూరు పట్టణంలోని మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్లో కాసోజు శంకరమ్మ , చిట్యాల శ్వేత గార్లకు ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా గౌరవనీయులు ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ గారు హాజరయ్యారు



తుంగతుర్తి నియోజకవర్గం
ఈరోజు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రం లో వంగపల్లి నర్సయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన తిరుమలగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేరాల వీరేష్ గారి కూతురు మరియు వారి కుమారుడి నూతన పట్టువస్త్రాలంకరణ కార్యాక్రమానికి హాజరై ఆశీర్వదించిన

తుంగతుర్తి శాసనసభ్యులు
గౌరవ శ్రీ మందుల సామేలు గారు



తుంగతుర్తి నియోజకవర్గం
ఈరోజు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రం లో కస్తూర్బా గాంధీ బాలికల స్కూల్ లో అదనపు తరగతుల గదుల నాబార్డ్ నిధులతో అంచనా విలువ 31.60 లక్షల రూపాయలతో శంకుస్థాపన కార్యక్రమనికి ముఖ్య అతిదులుగా విచ్చేసి శంకుస్థాపన చేసిన

తుంగతుర్తి శాసనసభ్యులు
గౌరవ శ్రీ మందుల సామేలు గారు




ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు
గౌ. శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సి ఎమ్ రేవంత్

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ (ట+టాఔ=జు×టా) ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి. సంబంధించి సైనిక పాఠశాలలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(జూజు), నాన్-సీఓఈ మరియు ఒకేషనల్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలను ఈరోజు డా. బి. ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమశాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... సీఎం శ్రీ రేవంత్ రెడ్డి విద్యను సామాజిక మార్పుకు ప్రధాన సాధనంగా భావిస్తూ పేద, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను పూర్తిగా ఉచితంగా అందించేందుకు కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. గురుకుల విద్యాసంస్థలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చారిత్రాత్మక చర్యలు తీసుకుంటోందన్నారు2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ 5న ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల చేయగా, ఏప్రిల్ 6 నుంచి మే 25 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 45,357 దరఖాస్తులు అందగా, అందులో వీూజ గ్రూప్‌కు 21,447, దీఖూజ గ్రూప్‌కు 17,400, వీజుజ, జజుజ, ఎజుజ గ్రూపులకు కలిపి 6,510 దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి



తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల విద్యాసంస్థల్లో మొత్తం 19,740 సీట్లు అందుబాటులో ఉండగా, మే 15న 117 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 39,052 మంది విద్యార్థులు హాజరై 86.09 శాతం హాజరు నమోదైనట్లు వెల్లడించారు. ఫేజ్-1 అడ్మిషన్లలోనే మొత్తం 18,401 సీట్లు భర్తీ కావడం గురుకులాలపై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ఇంకా 1,339 సీట్లు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు.కార్యక్రమంలో ూణ వై.జె. విజయ్ కుమార్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ కార్యదర్శి (ఖీూజ) కంభంపాటి శారద, జాయింట్ సెక్రటరీ సక్రు నాయక్, అసిస్టెంట్ సెక్రటరీ మధు నాయక్, డిప్యూటీ సెక్రటరీ సహజ, సూపరింటెండెంట్ మృణాళిని, ఐూ శ్రీకాంత్ తదితర అధికారులు పాల్గొన్నారు..






తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారి పర్యటన వివరాలు.
తేదీ:30 - 5 - 2026- శనివారం.
యాదగిరిగుట్ట పట్టణం నుండి తుర్కపల్లి మండలం వరకు సైకిల్ యాత్ర చేపట్టనున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు.
1.ఉదయం 6:00 గంటలకు తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శింస్తారు..
తుర్కపల్లి మండలం పల్లెపహడ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శింస్తారు.
తుర్కపల్లి పెద్దతండా గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శింస్తారు.
తుర్కపల్లి సంగ్య తండా గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం లో పాల్గొంటారు..

లితదుపరి వివరాలు పర్యటన అనంతరం

# దాతరపల్లి గ్రామంలో కల్వర్టు నిర్మాణానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారు శంకుస్థాపన చేశారు...

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం దాతరపల్లి గ్రామంలోని గొల్లగుడిసెల





మెయిన్ రోడ్‌పై నిర్మించనున్న కల్వర్టు పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న ఈ కల్వర్టు నిర్మాణంతో రాకపోకలకు ఎంతో సౌకర్యం కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. వర్షాకాలంలో గొల్లగుడిసెల మెయిన్ రోడ్‌పై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ కల్వర్టు పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని అన్నారు.అభివృద్ధి పనుల్లో ఎలాంటి రాజీ లేకుండా నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, తాగునీటి సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర స్వామి కళ్యాణ మండపంలో హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు స్థానిక నాయకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు..ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మరియు ఫౌండర్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఇది మంచి వేదికగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. చదువు పూర్తి చేసి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ప్రైవేట్ రంగంలో అవకాశాలు కల్పించేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని వారు అన్నారు..ఈ మెగా జాబ్ మేళాలో పలు ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థుల అర్హతలను పరిశీలించి ఇంటర్వ్యూలు నిర్వహించాయి. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్, పీజీ పూర్తి చేసిన యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉదయం నుంచే యువత కళ్యాణ మండపానికి భారీగా చేరుకొని తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరయ్యారు..జాబ్ మేళా ప్రాంగణంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాలంటీర్లు సహాయం అందించారు. యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా కెరీర్ గైడెన్స్, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించారు..యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరం. నిరుద్యోగ సమస్యను తగ్గించేందుకు మా ట్రస్ట్ తరపున భవిష్యత్తులో కూడా మరిన్ని ఉపాధి కార్యక్రమాలు నిర్వహిస్తాము అని తెలిపారు..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, ట్రస్ట్ సభ్యులు, వాలంటీర్లు మరియు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొన్నారు..



# గంటల్లోనే చిన్నారి ఆచూకీ.. తల్లిదండ్రులకు అప్పగించిన టూ టౌన్ పోలీసులు




**నల్లగొండ టౌన్,మే 29 (అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

నల్గొండ పట్టణంలో కనిపించకుండా పోయిన చిన్నారి చెన్న ద్రేశ్వరిని టూ టౌన్ పోలీసులు గంటల వ్యవధిలోనే గుర్తించి సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసుల వేగవంతమైన స్పందనతో చిన్నారి క్షేమంగా తిరిగి చేరడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. పట్టణంలోని కనకదుర్గమ్మ దేవాలయం సమీపంలో ఉదయం సమయంలో చిన్నారి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే సమాచారం అందుకున్న టూ టౌన్ పోలీసులు అప్రమత్తమై ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు ప్రారంభించారు. బస్టాండ్‌లు, రద్దీ కూడళ్లు, ప్రధాన రహదారులు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. టూ టౌన్ ఎస్ఐ సైదులు పర్యవేక్షణలో సాగిన గాలింపులో చిన్నారి ఆచూకీ లభించింది. అనంతరం ఆమెను క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనలో ఏఎస్ఐ ఉమారాణి, హెడ్ కానిస్టేబుల్ రాజు, కానిస్టేబుల్ బాలకోటి, పెట్రోలింగ్ సిబ్బంది ప్రదీప్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. చిన్నారి ఆచూకీని వేగంగా గుర్తించిన పోలీసు బృందంపై స్థానికులు అభినందనలు వ్యక్తం చేశారు.

# ఎంజీయూలో ఔట్సోర్సింగ్ నియామకాలపై ఆరోపణలు

## అక్రమాలపై విచారణ జరపాలంటూ ఉన్నత విద్యా మండలికి విద్యార్థి నేతల ఫిర్యాదు



**హైదరాబాద్,నల్లగొండ,మే 29 (అన్వేషనేత్రం ప్రతినిధి ):**

మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఇటీవల చేపట్టిన ఔట్సోర్సింగ్ నియామకాలలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ విద్యార్థి సంఘ నాయకులు తెలంగాణ ఉన్నత విద్యా మండలిని ఆశ్రయించారు. శుక్రవారం హైదరాబాద్‌లో మండలి చైర్మన్ ప్రొఫెసర్ జిట్టా బాలకృష్ణ రెడ్డిను కలిసి వినతిపత్రం సమర్పించారు. నియామక ప్రక్రియలో రోస్టర్ రిజర్వేషన్ విధానాన్ని పాటించలేదని, పత్రికల ద్వారా సరైన ప్రకటనలు ఇవ్వకుండా ఎంపికలు నిర్వహించారని విద్యార్థి నేతలు ఆరోపించారు. అర్హులైన నిరుద్యోగులకు అవకాశం కల్పించకుండా నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ అంశంపై ఇప్పటికే యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్‌కు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో ఉన్నత విద్యా మండలి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. విద్యార్థి నాయకుడు వాడపల్లి నవీన్ మాట్లాడుతూ, గతంలోనూ డైలీ వేజ్ ఉద్యోగుల నియామకాలలో నిబంధనలు ఉల్లంఘించారని ఆరోపించారు. ప్రస్తుతం జరిగిన నియామకాలలో కూడా నిరుద్యోగుల వద్ద నుంచి లక్షల రూపాయలు వసూలు చేసి వందకు పైగా అక్రమ నియామకాలు చేపట్టినట్లు ఆరోపణలు వినిపించాయి. ఇందుకు బాధ్యులైన ఏజెన్సీపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భవిష్యత్తులో ప్రభుత్వ, యూనివర్సిటీ పనులకు అనుమతించకుండా బ్లాక్‌లిస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత నియామకాలను రద్దు చేసి, పారదర్శకంగా కొత్త నోటిఫికేషన్ విడుదల చేసి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని విద్యార్థి నేతలు కోరారు. విద్యార్థుల ఫిర్యాదులను స్వీకరించిన మండలి చైర్మన్ ఈ అంశంపై విచారణ జరిపించి, యూనివర్సిటీ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలగొని శివ, రాజేష్, యశ్వంత్, రామ్, జితేందర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్

**సూర్యాపేట జిల్లా న్యూస్ మే: 29 (అన్వేషనేత్రం):**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మరియు రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం చివ్వెంల మండలం వలభాపురం లోని జగన్మాత పారా బాయిల్డ్ రైస్ ఇండస్ట్రీ ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే ఆన్ లోడింగ్



చేయాలని, మిల్లర్లు ధాన్యం దిగుమతిలో జాప్యం చేయకూడదని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేలా రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట చివ్వెంల తహసిల్దార్ చంద్రశేఖర్, రైస్ మిల్ యజమాని జగన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకం -- పార్టీ బలోపేతానికి కీలక అడుగు







**నల్లగొండ, మే 29 ( అన్వేషనేత్రం ప్రతినిధి )**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఒక నూతన నాయకుడిని నియమిస్తూ ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు లాలాజీ దేశాయ్ నిర్ణయం తీసుకున్నారు. ఈ నియామకం రాష్ట్రంలో సేవాదళ్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడానికి దోహదపడుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ కొత్తగా నియమితులైన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌కు అభినందనలు తెలియజేశారు. పార్టీ సిద్ధాంతాలు, సేవా కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లడంలో ఈ నియామకం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అలాగే ఎమ్మెల్యే పద్మా రెడ్డిలు కూడా ఈ నియామకంపై హర్షం వ్యక్తం చేసి, కొత్త బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. కొత్తగా నియమితులైన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు మరియు సేవాదళ్ విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతం మరియు యువతను కాంగ్రెస్ వైపు ఆకర్షించడం తన ప్రధాన లక్ష్యాలుగా ఉంటాయని తెలిపారు. “ప్రజాసేవే పరమావధి” అనే లక్ష్యంతో కార్యకర్తలతో కలిసి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ నియామకాన్ని పార్టీ కార్యకర్తలు స్వాగతిస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.

# నేరేడుచర్లలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి.

## సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి




**నేరేడుచర్ల: మే 29 అన్వేషనేత్రం**

నేరేడుచర్ల లో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేసి నేరేడుచర్ల గరిడేపల్లి పాలకవీడు మండల ప్రజలకు అందుబాటులో ఉంచాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర మంత్రి శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి ని కోరారు శుక్రవారం నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో పార్టీ ముఖ్యులతో కలిసి ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ఏడు మండలాలకు కలిపి ఒకే ఒక ఫైర్ స్టేషన్ ఉండటం వల్ల ప్రజలకు అవసరానికి ఉపయోగపడటం లేదని అందువల్ల హుజూర్నగర్ ప్రాంతానికి ఒకటి నేరేడుచర్ల ప్రాంతానికి మరొక ఫైర్ స్టేషన్ ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని అలాగే నేరేడుచర్ల గరిడేపల్లి పాలకీడు మండలాలకు ఒక షీ టీంలు ఏర్పాటు చేయాలని తద్వారా విద్యార్థినులకు మహిళలకు ఎంతో రక్షణగా ఉంటుందని మరియు నేరేడుచర్లలో పోలీస్ సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో డి.ఎస్.పి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందంజలో ఉంచేందుకు మంత్రి ఉత్తమ్ చేస్తున్న ప్రయత్నాలకు అభినందనలు తెలియజేస్తూనే ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న డిఎస్పీ కార్యాలయం ఏర్పాటు పోలీస్ సర్కిల్ కార్యాలయం ఏర్పాటు షీ టీం మరియు ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని అలాగే నేరేడుచర్ల కేంద్రంగా మినీ బస్సు డిపో ఏర్పాటు చేయాలని పాలకవీడు మండలంలోని మహంకాళి గూడెం వద్ద కృష్ణానదిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని తద్వారా ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యంగా డీ లిమిటేషన్ లో భాగంగా నేరేడుచర్లను అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని సూచించారుఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, ꠰ా ×ˉ ఖీ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను రైతు సంఘం మండల కార్యదర్శి కటికోల వెంకన్న ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ ఉన్నారు.



తుంగతుర్తి నియోజకవర్గం

ఈరోజు సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఇటూర్ గ్రామం లో ꠰ా×=ꠌజూ సంస్థ వారు నిర్మించిగా ఎవశ్రీశ్రీ టవర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా విచ్చేసి ప్రారంభించిన

తుంగతుర్తి శాసనసభ్యులు
గౌరవ శ్రీ మందుల సామేలు గారు

# ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ సెలెక్షన్స్‌కు ఏర్పాట్లు పూర్తి

## అండర్-9, అండర్-15 బాల, బాలికలకు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక -- మే 31న

**సూర్యాపేటలో జిల్లా స్థాయి చెస్ పోటీలు**



సూర్యాపేట జిల్లా న్యూస్ మే: 29 (అన్వేషనేత్రం):: ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ సెలెక్షన్స్-2026ను అండర్-9, అండర్-15 బాల, బాలికలకు నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్, కార్యదర్శి ఎల్ సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 31వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు సూర్యాపేట పట్టణంలోని స్థానిక టి.టి.డి కళ్యాణ మండపంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ సెలెక్షన్స్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. చదరంగం క్రీడలో ప్రతిభ కనబరిచే బాల, బాలికలకు ఈ పోటీలు మంచి అవకాశమని పేర్కొన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రతిభ కనబరిచిన వారికి షీల్డ్స్, ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు చెప్పారు. చిన్నారుల్లో మేధస్సు, ఏకాగ్రత, వ్యూహాత్మక ఆలోచనలను పెంపొందించడంలో చెస్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని చదరంగం క్రీడాకారులు,తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. పోటీలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి ఎల్ సతీష్ కుమార్‌ను 9394753343 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

# గంజాయి నిర్మూల లక్ష్యంగా నార్కోటి డాగ్ ‘రోలెక్స్’ తనిఖీలుఎస్సై సైదిరెడ్డి ఆధ్వర్యంలో

## గాంజా లాంటి మాదకద్రవ్యాలు నిర్మూలనే ప్రధాన లక్ష్యం

**నేరేడుచర్ల :-మే 29 అన్వేషనేత్రం**




సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది శుక్రవారం నేరేడుచర్ల మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు అని ఎస్సై తెలిపారు. గాంజా లాంటి మాదకద్రవ్యాల నిర్మూలన గుర్తింపు లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో మండల కేంద్రంలో హోటల్స్, టీ దుకాణాలు, మెడికల్ దుకాణాలు, కూరగాయల దుకాణాలు, బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు, సోదాలు నిర్వహించామని అన్నారు. ప్రస్తుత సమాజంలో గాంజాయి లాంటి మాదకద్రవ్యం మన యువతని సమాజాన్ని పట్టిపీడిస్తుందని దీనిని






తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉండాలని అన్నారు. దీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించామని. డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించారు. ఎవరైనా గంజాయి ఉపయోగించి ఉపయోగించేవారు ఉన్నా సరఫరా చేసేవారు ఉన్నా అలాంటి వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు.







**నకిరేకల్ నియోజకవర్గం**

కట్టంగూర్ మండల వీణాగా విధులు నిర్వహించి, నేడు పదవీ విరమణ పొందిన శ్రీ పెరుమాళ్ల జ్ఞాన ప్రకాష్ గారికి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఒ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు. ఈ సందర్భంగా ఆయన అందించిన సేవలను ఎమ్మెల్యే గారు ప్రశంసిస్తూ, భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో విశ్రాంతి జీవితం గడపాలని ఆకాంక్షించారు.



నకిరేకల్ నియోజకవర్గం :-
చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన ఓర్సు ఓంప్రకాశ్ గారి కుమార్తె – కుమారుడిల నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను దీవించిన.,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..




ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారి 100 రోజుల ప్రజాప్రస్థానం
" బడుగు జనుల ఊపిరి"
పుస్తకావిష్కరణ త్వరలో.......

## ప్రజా అభిప్రాయ సేకరణ



రైతు డిస్కమ్ ఏర్పాటుపై తెలంగాణ ఈఆర్సీ నిర్వహించిన ప్రజా అభిప్రాయ సేకరణ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శ్రీ అద్దంకి దయాకర్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులకు ప్రత్యేక విద్యుత్ పంపిణీ వ్యవస్థ ద్వారా మరింత మెరుగైన సేవలు అందించాలనే అంశంపై చర్చించారు. రైతులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా, వ్యవసాయ రంగ అభివృద్ధి, విద్యుత్ సమస్యల త్వరిత పరిష్కారం కోసం రైతు డిస్కమ్ ఏర్పాటు అవసరమని అభిప్రాయాలు వ్యక్తం చేశారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు.



## గ్రామీణ తెలంగాణలో డిజిటల్ విప్లవం

తెలంగాణలోని ప్రతి గ్రామానికి హైస్పీడ్ ఇంటర్నెట్
డిజిటల్ సేవల విస్తరణే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు
చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి
తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు
ప్రధానాంశాలు:
ఉమ్మడి వ్యూహం – డిజిటల్ కనెక్టివిటీ:




కేంద్ర టెలికాం శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా గారితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో గ్రామీణ తెలంగాణను డిజిటల్‌గా బలోపేతం చేయడంపై సుదీర్ఘంగా చర్చించారు.
చివరి మైలు వరకు ఇంటర్నెట్:
తెలంగాణలోని మారుమూల గ్రామాలు, గిరిజన తండాల వరకు హైస్పీడ్ ఇంటర్నెట్ మరియు నాణ్యమైన మొబైల్ కనెక్టివిటీని అందించడమే లక్ష్యంగా 'ప్రజా ప్రభుత్వం' ప్రణాళికలు సిద్ధం చేస్తోందని సీఎం గారు వివరించారు.
'టి–ఫైబర్' (౧–ఖీఅఎవతీ) బలోపేతం:
రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న డిజిటల్ మౌలిక సదుపాయాలను, ముఖ్యంగా టి–ఫైబర్ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ పథకాలతో అనుసంధానం చేసి, ప్రతి ఇంటికీ డిజిటల్ సేవలను చేర్చడంపై కేంద్ర మంత్రితో చర్చలు జరిపారు.
గ్రామాల్లో విద్యా, వైద్య విప్లవం:
ఇంటర్నెట్ సదుపాయం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (౧ుఎజం) టెలి–మెడిసిన్ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని సీఎం గారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.
కేంద్రం సానుకూల స్పందన:
తెలంగాణ ప్రభుత్వం రూరల్ డిజిటలైజేషన్ కోసం తీసుకుంటున్న చొరవను కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా గారు అభినందించారు. రాష్ట్రంలో టెలికాం రంగ విస్తరణకు, నెట్‌వర్క్ లేని గ్రామాల్లో కొత్త టవర్ల ఏర్పాటుకు కేంద్రం నుండి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. సాంకేతికత కేవలం నగరాలకే పరిమితం కాకుండా, పల్లె పల్లెకూ చేరినప్పుడే అసలైన అభివృద్ధి సాధ్యం. సీఎం రేవంత్ రెడ్డి గారి దార్శనికతతో గ్రామీణ తెలంగాణలో సరికొత్త డిజిటల్ విప్లవానికి నాంది పడబోతోంది.

## తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాని విజయవంతం చేయండి:డాక్టర్ పిడమర్తి రవి

జూన్ 21 2026 ఇందిరా పార్కులో నిర్వహించ తలపెట్టిన ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం సన్నాక సమావేశంలో భాగంగా ఈరోజు మేడ్చల్ మెదక్ కామారెడ్డి నిజామాబాదులో పర్యటించిన పిడమర్తి రవి గారు తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం పింఛన్ మరియు గుర్తింపు కార్డు ఇవ్వాలి అనే ప్రధాన డిమాండ్తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరూ జూన్ 21న వేలాదిగా తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు






## ఇందిరమ్మ చీరల పంపిణీకి శ్రీకారం

### నల్లగొండలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభం

### స్వదేశీ కుక్క పిల్లల దత్తత కార్యక్రమానికీ ఆరంభం





**నల్లగొండ,మే 29 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక––99 రోజుల యాక్షన్ ప్లాన్'లో భాగంగా ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నగర మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. మహిళా సంఘ సభ్యులు, 18 సంవత్సరాలు నిండిన అర్హులైన మహిళా ఓటర్లకు ఈ చీరలను పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. మే 29 నుంచి జూన్ 3 వరకు నగరంలోని అన్ని డివిజన్లలో సంబంధిత కార్పొరేటర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక కేంద్రాల ద్వారా చీరల పంపిణీ చేపడతామని పేర్కొన్నారు. వార్డ్ ఆఫీసర్లు, డివిజన్ కార్పొరేటర్ల సమన్వయంతో అర్హులైన మహిళలకు చీరలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ ద్వారా మహిళలకు ప్రత్యక్ష లాభం కలగడంతో పాటు సిరిసిల్ల నేత కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. మహిళా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేసి అర్హులైన ప్రతి మహిళకు చీర అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

**స్వదేశీ కుక్క పిల్లల దత్తతకు స్పందన**

అనంతరం స్వదేశీ (ఇండీ) కుక్క పిల్లల దత్తత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వదేశీ జాతి కుక్కల సంరక్షణకు ప్రజలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. దత్తత తీసుకున్న వారు కుక్క పిల్లలకు సకాలంలో టీకాలు వేయించి ఆరోగ్యం, పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలని సూచించారు. పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ స్వదేశీ జాతి కుక్కల ప్రత్యేకతలు, సంరక్షణ, వ్యాధుల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లలో చీరల పంపిణీకి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు తమ వార్డుల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలకు వెళ్లి చీరలను స్వీకరించాలని కోరారు. అలాగే స్వదేశీ కుక్కల దత్తత కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పలువురు కార్పొరేటర్లు, మహిళా సంఘ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. మొత్తం 720 మంది మహిళా సంఘ సభ్యులు హాజరయ్యారు.

## ఐకేపీ-వీవోఏల సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం

### 26 వేల కనీస వేతనం అమలు వరకు ఉద్యమం : ఎస్వీ రమ

**నల్లగొండ,అన్వేషనేత్రం ప్రతినిధి,మే 29 :**

ఐకేపీ–వీవోఏల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమవుతోందని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్వీ రమ విమర్శించారు. ఉద్యోగులపై అధిక పనిభారం మోపుతూ తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నారని ఆరోపించారు. ఐకేపీ వీవోఏల జిల్లా విస్తృత సమావేశం నల్గొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో చిలుముల దుర్గయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్వీ రమ మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 58ను సవరించి కనీస వేతనంగా రూ.26 వేలును అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అలాగే గుర్తింపు కార్డులు జారీ చేయాలని, ఉద్యోగులపై పనిఒత్తిడి పెంచకూడదన్నారు. ప్రభుత్వం తో పలుమార్లు చర్చలు జరిపిన అనంతరం జూన్ 2 నాటికి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు.



ఆలోపు సమస్యలు పరిష్కరించకపోతే పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండీ సలీం మాట్లాడుతూ ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. గౌరవ వేతనం కాకుండా నేరుగా ఉద్యోగుల వ్యక్తిగత ఖాతాల్లో వేతనాలు జమ చేయాలని, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పెంజర్ల సైదులు, యూనియన్ జిల్లా కార్యదర్శి పొడిచేటి సులోచన, సురేష్, సుజాత, శేఖర్, రేణుక రాందాస్, సువర్ణ, లక్ష్మి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట



## రియాన్ పరాగ్, వైభవ్ సూర్యవంశీ మధ్య కోల్డ్ వార్..?

ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ ఉత్కంఠ రేపుతున్న వేళ రాజస్థాన్ రాయల్స్ క్యాంప్‌లో తీవ్ర కలకలం రేగింది. మైదానంలో పరుగుల వరద పారిస్తున్న సంచలన బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ, జట్టు కెప్టెన్ రియాన్ పరాగ్ మధ్య విభేదాలు భగ్గుమన్నట్లు సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్‌గా మారింది. ముంబై విమానాశ్రయంలో ఇద్దరు ఆటగాళ్ల మధ్య జరిగిన ఈ ఆసక్తికర ఘటనే ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ తర్వాత ఈ ఏడాది ప్లేఆఫ్స్ చేరిన నాలుగో జట్టుగా రాజస్థాన్ రాయల్స్ నిలిచింది. బుధవారం న్యూ చండీగఢ్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగబోయే ఎలిమినేటర్ మ్యాచ్ కోసం జట్టు ముంబై నుంచి చండీగఢ్‌కు విమానంలో ప్రయాణమైంది. లీగ్ దశ చివరి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌ను ఓడించిన ఉత్సాహంలో ఉన్న రాయల్స్ ఆటగాళ్లు విమానాశ్రయానికి చేరుకున్నప్పుడు ఈ వివాదం చోటుచేసుకుంది. ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆటగాళ్ల ఫొటోలను తీసేందుకు మీడియా ప్రతినిధులు, ఫోటోగ్రాఫర్లు ఎగబడ్డారు. ఈ క్రమంలో ఒక ఫోటోగ్రాఫర్ కెప్టెన్ రియాన్ పరాగ్, యువ సంచలనం వైభవ్ సూర్యవంశీలను కలిసి ఒక ఫోటో ఇవ్వాల్సిందిగా కోరాడు. దీనికి పరాగ్ తనదైన శైలిలో స్పందిస్తూ, "మేమేమీ సినిమా స్టార్లం కాదు" అంటూ ఫోటో ఇవ్వడానికి నిరాకరించాడు. పరాగ్ చేసిన ఈ వ్యాఖ్య పక్కనే ఉన్న 15 ఏళ్ల వైభవ్‌కు నచ్చలేదు. దాంతో ఆయన తన కెప్టెన్‌ను ఎంతో సీరియస్‌గా, కోపంగా చూస్తూ ఉండిపోయాడు. ఈ చూపుల యుద్ధానికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కావడంతో ఇద్దరి మధ్య ఏదో నడుస్తోందనే ప్రచారం ఊపందుకుంది.ఈ సీజన్లో రాజస్థాన్ రాయల్స్ జట్టును వైభవ్ సూర్యవంశీ ఒంటిచేత్తో ముందుకు నడిపిస్తున్నాడు. కేవలం 15 ఏళ్ల వయసులోనే జస్‌ప్రీత్ బుమ్రా, పాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, సునీల్ నరైన్ వంటి ప్రపంచ స్థాయి బౌలర్లను నెట్ బౌలర్లకంటే హీనంగా బాదేస్తున్నాడు.

## కోహ్లీ సరికొత్త రికార్డు..



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్, రన్ మెషిన్ విరాట్ కోహ్లీ ఖాతాలో మరో అద్భుతమైన మైలురాయి చేరింది. ఐపీఎల్ ప్రారంభమైన 2008 సీజన్ నుంచి ఆర్‌సీబీ జట్టుకు నమ్మకమైన పిల్లర్‌గా నిలిచిన కోహ్లీ, ఐపీఎల్ 2026 క్వాలిఫైయర్ 1 మ్యాచ్ ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించాడు. మే 26న ధర్మశాల వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న ఈ కీలక పోరులో బరిలోకి దిగడం ద్వారా, ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు ఆడిన దిగ్గజాల సరసన కోహ్లీ చోటు సంపాదించుకున్నాడు.ఐపీఎల్ చరిత్రను తిరగేస్తే విరాట్ కోహ్లీ పేరిట లేని రికార్డు అంటూ లేదు. ఈ మెగా టోర్నీలో ఇప్పటివరకు అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా కోహ్లీనే అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అతను మొత్తం 9218 పరుగులు చేసి ఎవరికీ అందనంత ఎత్తులో నిలిచాడు. అంతేకాదు, ఐపీఎల్‌లో అత్యధిక హాఫ్ సెంచరీలు (76 హాఫ్ సెంచరీలు) చేసిన రికార్డు కూడా కోహ్లీ పేరిటే ఉంది. అతని తర్వాత డేవిడ్ వార్నర్ ఉండగా, ప్రస్తుతం ఆడుతున్న యాక్టివ్ ప్లేయర్లలో కేఎల్ రాహుల్ 51 హాఫ్ సెంచరీలతో రెండో స్థానంలో ఉన్నాడు. ఈ గణాంకాలే ఐపీఎల్‌లో కోహ్లీ సృష్టించిన సామ్రాజ్యానికి అద్దం పడుతున్నాయి.తాజాగా గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న క్వాలిఫైయర్ 1 మ్యాచ్‌తో కలిపి విరాట్ కోహ్లీ తన కెరీర్‌లో 18వ ఐపీఎల్ ప్లేఆఫ్ మ్యాచ్ ఆడుతున్నాడు. దీనితో అతను శిఖర్ ధావన్, దినేష్ కార్తీక్, కీరన్ పొలార్డ్ వంటి దిగ్గజాల రికార్డును సమం చేశాడు. ఐపీఎల్ ప్లేఆఫ్స్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ 28 మ్యాచ్‌లతో టాప్‌లో ఉన్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో రవిచంద్రన్ అశ్విన్ (24 మ్యాచ్‌లు), సురేష్ రైనా (24 మ్యాచ్‌లు), రోహిత్ శర్మ (23 మ్యాచ్‌లు), అంబటి రాయుడు (23 మ్యాచ్‌లు), రవీంద్ర జడేజా (23 మ్యాచ్‌లు), డ్వేన్ బ్రావో (19 మ్యాచ్‌లు) ఉన్నారు. ఇప్పుడు వారి వెనుకే విరాట్ కోహ్లీ కూడా చేరిపోయాడు. ఐపీఎల్ నాకౌట్ స్టేజ్‌లో విరాట్ కోహ్లీ ప్రదర్శనపై భిన్నమైన రికార్డులు ఉన్నాయి. ఆర్‌సీబీ తరఫున అతను ఇప్పటివరకు 4 ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌లు ఆడాడు. ఫైనల్స్ లో కోహ్లీ 34.75 సగటుతో, 126.36 స్ట్రైక్ రేట్‌తో పర్వాలేదనిపించేలా రాణించాడు. అయితే ఎలిమినేటర్ మ్యాచ్‌ల విషయానికి వస్తే మాత్రం కోహ్లీ ట్రాక్ రికార్డు అంత ఆశాజనకంగా లేదు. ఆడిన 5 ఎలిమినేటర్ మ్యాచ్‌లలో అతను కేవలం 23.00 సగటు, 108.49 పేలవమైన స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేశాడు. ఈ స్లో బ్యాటింగ్ కారణంగా గతంలో ఆర్‌సీబీ కొన్ని కీలక మ్యాచ్‌లలో ఓటమి పాలుకావాల్సి వచ్చింది. పాత రికార్డులు ఎలా ఉన్నప్పటికీ, ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్‌లో మాత్రం విరాట్ కోహ్లీ వీరవిహారం చేస్తున్నాడు. ఈ సీజన్‌లో ఆడిన 14 లీగ్ మ్యాచ్‌లలో అతను 50కి పైగా అద్భుతమైన సగటుతో, 162.03 స్కై-హై స్ట్రైక్ రేట్‌తో పరుగుల వరద పారించాడు. ఆర్‌సీబీ జట్టు వరుస విజయాలతో ప్లేఆఫ్స్ క్వాలిఫైయర్ 1 కి చేరుకోవడంలో కోహ్లీ బ్యాటింగే ప్రధాన బలమైంది. ఇదే ఫామ్‌ను గుజరాత్‌పై కూడా కొనసాగించి, ఆర్‌సీబీని ఫైనల్‌కు చేర్చడమే లక్ష్యంగా కింగ్ కోహ్లీ బరిలోకి దిగాడు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA

## బుచ్చిబాబు కోసం పెద్దిలో నటించా: దివ్యేందు

'పెద్ది' డైరెక్టర్ బుచ్చిబాబుపై ప్రశంసలు కురిపించారు బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ. ఆయన కోసమైనా 'పెద్ది' చేయాలని అనుకున్నట్లు చెప్పారు. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కించిన చిత్రం 'పెద్ది'. ఇందులో దివ్యేందు శర్మ కీలక పాత్రలో నటించారు. జూన్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ప్రచారంలో భాగంగా దివ్యేందు ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు. ఈ సినిమా అంగీకరించడానికి కారణం వెల్లడించారు. తాను ఉత్తరాఖండ్‌లో షూటింగ్‌లో ఉన్నప్పుడు ఈ చిత్ర బృందం నుంచి ఫోన్ వచ్చింది. వీలున్నప్పుడు వస్తాను అని చెప్పా. తర్వాత 'మిమ్మల్ని కలవాలి' అని బుచ్చిబాబు చాలా మెసేజ్‌లు పెట్టారు. దీంతో నేను ఆ షూట్ మధ్యలోనే ఆపేసి ఎంతోసేపు ప్రయాణించి చాలా కష్టపడి అక్కడినుంచి ఇక్కడికి వచ్చాను. బుచ్చిబాబును చూసి ఆశ్చర్యపోయాను. ఎంతో ప్రేమతో వ్యవహరించారు. కళకు ఎంత గౌరవం ఇస్తారో చూశాను. నా పాత్రను వివరించేటప్పుడే నిర్ణయించుకున్నా. ఈ సినిమా ఎలా ఉన్నా బుచ్చిబాబు కోసం చేయాలి అని. వెంటనే ఓకే చేశా. ఆయన నన్ను అంత ప్రభావితం చేశారు' అని దివ్యేందు తెలిపారు. ఇక పెద్ది కథ గురించి మాట్లాడుతూ..'స్టోరీ చూసి షాక్ అయ్యాను.



## చెన్నై లవ్‌స్టోరీ నుంచి నిను వదలనే ..సెకండ్ సింగిల్ విడుదల

నిమిషమైనా నిను వదలనే.. అంటూ తన మ్యూజిక్‌తో మ్యాజిక్ క్రియేట్ చేశారు మణిశర్మ. కిరణ్ అబ్బవరం ప్రధానపాత్రలో రవి నంబూరి దర్శకత్వంలో రానున్న చిత్రం 'చెన్నై లవ్‌స్టోరీ'. తాజాగా ఈసినిమా నుంచి సెకండ్ సింగిల్‌ను టీమ్ విడుదల చేసింది. 'నను నేను వదిలినా.. నిను వదలనే..' అంటూ సాగే లిరిక్స్ అనంత్ శ్రీరామ్ అందించగా.. జావెద్ అలీ తన గాత్రంతో మరోస్థాయికి తీసుకెళ్లారు. యూత్‌కు కనెక్ట్ అయ్యేలా ఉన్న ఈ పాటను తీర్చిదిద్దారు. తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్న యువ నటి శ్రీ గౌరి ప్రియ. వరుసగా విభిన్న పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ తెలుగమ్మాయి ప్రస్తుతం హీరో కిరణ్ అబ్బవరంతో కలిసి 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రంలో నటిస్తోంది. తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన 'వదలనే' పాట లాంచ్ ఈవెంట్‌లో శ్రీ గౌరి ప్రియ చేసిన వ్యాఖ్యలు అందరినీ భావోద్వేగానికి గురి చేశాయి. ఈ పాటలోని లిరిక్స్‌ను ఎవరికి అంకితం చేస్తారని ప్రశ్నించగా, శ్రీ గౌరి ప్రియ సమాధానం ఇస్తూ ఒక్కసారిగా భావోద్వేగానికి లోనైంది. నిజంగా చెప్పాలంటే మా అమ్మ నన్ను వదిలేసి మూడేళ్లు అయింది. కానీ తను నన్ను అసలు వదల్లేదు. నేను కూడా తనను ఎప్పటికీ వదలను. ఈ విషయం తనకు తెలుసు, నాకు తెలుసు. ఈ పాటలోని లైన్స్‌ను మా అమ్మకే అంకితం చేస్తున్నాను' అని చెప్పింది. ఆమె మాటలు విన్న వెంటనే కార్యక్రమంలో ఉన్నవారు కొద్దిసేపు నిశ్శబ్దంగా మారిపోయారు. సోషల్ మీడియాలో ఈ వీడియో వేగంగా వైరల్ అవుతోంది. మూడేళ్ల క్రితం శ్రీ గౌరి ప్రియ తల్లి వసుంధర క్యాన్సర్ కారణంగా మరణించారు. తల్లితో తనకు చాలా ఆత్మీయ అనుబంధం ఉండేదని గౌరి ప్రియ పలు సందర్భాల్లో వెల్లడించింది. ఆమెను కేవలం తల్లిగానే కాకుండా ఒక మంచి స్నేహితురాలిగా భావించేదని చెప్పింది. తల్లి మరణంతో కొంతకాలం తీవ్ర మానసిక వేదనకు గురైన ఆమె, ఆ తర్వాత మళ్లీ తన కెరీర్‌పై దృష్టి పెట్టింది. హీరో కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటిస్తున్న 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. సంగీత దర్శకుడు మణిశర్మ స్వరాలు అందిస్తున్నారు.





## విశ్వంభర విడుదల తేదీపై అస్పష్టత

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. మెగాస్టార్ అభిమానులను ఎక్కువగా కలవరపెడుతున్న విషయం మాత్రం 'విశ్వంభర' మూవీ గురించే. ఎందుకంటే ఈ ప్రాజెక్ట్ చాలా కాలం క్రితమే ప్రారంభమై, షూటింగ్ కూడా పూర్తయిన దశకు చేరుకున్నప్పటికీ.. ఇప్పటివరకు విడుదల తేదీపై స్పష్టత రాకపోవడం అభిమానుల్లో అనుమానాలు పెంచుతోంది. దర్శకుడు వశిష్ట తెరకెక్కిస్తున్న 'విశ్వంభర' మెగాస్టార్ కెరీర్‌లో అత్యంత భారీ ఫాంటసీ చిత్రాల్లో ఒకటిగా రూపొందుతోంది. విజువల్ ఎఫెక్ట్స్, గ్రాండియర్ సెట్స్, భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే షూటింగ్ దాదాపు పూర్తయిందని వార్తలు వచ్చినప్పటికీ, సినిమా రిలీజ్ విషయంలో మాత్రం ఎలాంటి అధికారిక ప్రకటన లేకపోవడం అభిమానులను నిరాశకు గురిచేస్తోంది. మొదట ఈ సినిమాను సమ్మర్ రిలీజ్‌గా తీసుకురానున్నట్లు ప్రచారం జరిగింది. అయితే ప్రస్తుతం పరిస్థితులు చూస్తుంటే ఆ ప్లాన్ అమలు అయ్యే అవకాశాలు కనిపించడం లేదు. సినిమా నుంచి పెద్దగా అప్‌డేట్లు కూడా లేకపోవడంతో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'విశ్వంభర' ఆలస్యానికి ప్రధాన కారణం విజువల్ ఎఫెక్ట్స్ పనులేనని టాక్ వినిపిస్తోంది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434